



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 26 సెప్టెంబర్ 2025

పేజీలు 8







# ఒంటిమిట్టలో బస్టాండ్ ఎక్కడ?

## టాయిలెట్లు సౌకర్యం ఎక్కడ?

-ఆర్టీసీ బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియక పరుగులు పెడుతున్న ప్రయాణికులు

- టాయిలెట్లు లేక ఇబ్బంది పడుతున్న మహిళా ప్రయాణికులు

ఒంటిమిట్ట,మేజర్ న్యూస్: ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఏకశిలా నగరం ఒంటిమిట్టలో బస్టాండ్ ఎక్కడో తెలియక ఆర్టీసీ బస్సులు ఒక్కచోట ఆగడం లేదు. మిగతా 2లో




# కువైట్‌లో ఓజీ సంబరాలు

## యర్రం శెట్టి హరిబాబు ఆధ్వర్యంలో కువైట్ నందు ఓజి వేడుకలు

2లో





## గుర్రప్పపాలెం బ్రిడ్జిని పరిశీలించిన బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని శ్రీ వెంకయ్యస్వామి దేవాలయం నుండి గురప్పపాలెం పోవు మార్గంలో గుంజన ఏరుపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని గురువారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణాన్ని పక్కా ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పూర్తి చేయాలని సైట్ ఇంజనీర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్కటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



**చిట్వేలి మేజర్ న్యూస్:** కలియుగ దైవం స్వయంభు గుండాలకోన కర్కటేశ్వర స్వామి, బ్రహ్మోత్సవాలు పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ రాజశేఖర్, గురువారం ,ఆవిష్కరించారు. ఈ మేరకు గుండాల కోన కర్కటేశ్వర స్వామి, దేవస్థానం నందు 12 శివలింగాలకు సామూహికంగా భక్తులచే అభిషేక కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్టు కమిటీ సభ్యులు తెలియజేశారు. నవంబర్ 27 నుండి మొదలుకానున్న ఈ ఉత్సవాలు ఐదు వారాలు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరుద్ర నక్షత్రంతో కూడిన వరం నాడు మరియు కార్తీక పౌర్ణమి నాడు మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకనికి 5116 ,నగదుచ చెల్లించి పూజా కార్యక్రమంలో పాల్గొనుచు వారు స్థానిక కమిటీ సభ్యులకు సంప్రదించాలన్నారు. ప్రతి సోమవారం,ఉదయం నుండి సాయంత్రం వరకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 7710203050 గల నెంబర్కు సంప్రదించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శివారెడ్డి ,సెక్రటరీ ప్రహల్లాద ట్రెజరర్ రామచంద్ర యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రకాళి



**చిట్వేలి, మేజర్ న్యూస్:** దసరా బ్రహ్మోత్సవాలు అంబరాన్ని అంటుతున్నాయి. చిట్వేలి లోని శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో చిట్వేలి పట్టణంలో ఉన్న కన్యకా పరమేశ్వరి, ఆలయాలలో ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం, నాలుగవ రోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భద్రకాళి, ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి, ఆలయంలో చిట్వేలి లోని ఆర్య వైశ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధిస్తూ అమ్మవారి శాలలో ఆటల పోటీలు కన్యకా పరమేశ్వరి పఠనం పటిస్తూ భక్తిపార్వస్యంలో అమ్మవారిని కొలిచారు. అమ్మవారి శాలకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.

# కదంబవాసిని వృక్షాలను పెంచండి
# ప్రకృతిని కాపాడుకుందాం మానవాళి మనుగడ సాగిద్దాం



**చిట్వేలి మేజర్ న్యూస్:** ఎంతో ప్రీతి చెందిన వృక్షాలలో ఆలయాల్లో అమ్మవారికి ప్రీతిపాత్రమైన వృక్షం ఇటు మద్యకాలంలో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. ఈ పుష్పాలు చూసేందుకు అందంగా కూడా ఉంటాయి. అవి ఏ వృక్షాలనుకుంటున్నారా అమ్మవారి స్తోత్రములు పలికే కదంబవాసిని వృక్షం ఆగస్టు నెల నుండి డిసెంబర్ వరకు ఈ పుష్పాలు చెట్టు నిండా చాలా చూడముచ్చటగా ఈ పువ్వులు పూస్తాయి. ముఖ్యంగా కదంబవాసిని వృక్షానికి సంబంధించిన పువ్వులు అమ్మవారికి చానా ఇష్టమైన పుష్పంగా భావిస్తారు. దసరా బ్రహ్మోత్సవాలలో ఈ పూలతో అమ్మవారిని అలంకరించిన ఆలయాలు ఎన్నో ఉన్నాయి. ఇటు మధ్య కురిసిన వర్షాలకు ఈ పుష్పాలకు పైభాగాన తెల్లగా పచ్చగా ఉన్న రంగు వర్షం వలన తొలగిపోతుంది దీనికి కారణం ఈ పుష్పానికి తేనెటీగలు తుమ్మెద ఈగలు ముసురుతాయి ఆ పుష్పంలో ఉండే రసాయనమంతా తీర్చి తిప్పిచేస్తాయి. నాలుగు నెలలు పూసే ఈ పువ్వుల కోసం భక్తులు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఆలయంలోనూ ఈ వృక్షం ఉండేలా ఆలయ నిర్వాహకులు కదంబ వృక్షాలను నాటుతున్నారు. మూడు సంవత్సరాల వయసు నుండి ఐదు సంవత్సరాల తరువాత పూలు పూస్తాయి ఈ వృక్షానికి ముఖ్యంగా అమ్మవారికి ఇష్టమైన ఈ నవరాత్రుల ఉత్సవాలకు ఈ పూలు ఆకర్షణగా నిలుస్తున్నాయి. కార్తీక మాసంలో ఆ మాసమంతా పార్వతీ పరమేశ్వరులకు అలంకరణగా ఈ పుష్పాలను ఏర్పాటు చేసి శివాలయాలలో పూజలు అందిస్తారు.

ప్రతి ఇంటి ముందు పెరటి చెట్టుగా కదంబ వృక్షాన్ని పెంచితే చాలా మంచిదని మానవాళికి ఆరోగ్యాన్ని కలిగించే వృక్షమని వృక్షజాతులను ప్రేమించే ప్రేమికులు తెలియజేస్తున్నారు. నీరు చెట్టు కార్యక్రమంలో కదంబ వృక్షాన్ని ఎంచుకొని చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపడితే మంచిదని చిట్వేలి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## కాత్యాయని దేవి అలంకరణతో అమ్మవారు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** దేవి శరన్న వ రాత్రి మహోత్సవాలు మండల వ్యాప్తంగా వైభవంగా సాగుతున్నాయి నాలుగో రోజైన దుర్గమ్మ అమ్మవారు గురువారం కాత్యాయని దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది సిద్ధవటం మండలంలోని సాయి నగర్ గ్రామంలో దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు సందర్భంగా దుర్గమ్మ కాత్యాయని దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది ప్రత్యేక పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమర్నాథ్ శర్మ మాట్లాడుతూ నవమి మహోత్సవాల సందర్భంగా నాలుగో రోజు దుర్గమ్మ అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చిందని రాత్రికి ప్రత్యేక కోలాటాలు ప్రత్యేక దీపారాధన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గ్రామంలో ఉన్న మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున అమ్మవారి సేవలో పాల్గొనాలని దేవీ నవరాత్రి మహోత్సవాలు మండల వ్యాప్తంగా ఉన్న అమ్మవారి దేవాలయాల్లో వైబోవహితంగా జరుగుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కువైట్‌లో ఓజీ సంబరాలు



**రాజంపేట,మేజర్ న్యూస్:** ఓజి ఒరిజినల్ గ్యాంగ్ స్టార్ చిత్రం ఘన విజయం సాధించడంతో కువైట్ లో సంబరాలు అంబరాన్ని అంటాయి. జనసేన పార్టీ ఎన్నారై కువైట్ అధ్యక్షులు ఎర్రం శెట్టిహరిబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఓ జీ (ఒరిజినల్ గ్యాంగ్ స్టార్) మూవీ రిలీజ్ సందర్భంగా మొదటి స్పెషల్ ప్రీమియర్ రెండు షోలు కువైట్ నందు అభిమానుల కొరకు వేయించడం జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా కువైట్ నందు ఉన్నటువంటి మెగా ఫ్యామిలీ అభిమానులు ఘనంగా పండుగ వాతావరణం సంబరాలు జరుపుకోవడం జరిగినది. ముఖ్యంగా ముందస్తుగా కువైట్లో సినిమా ప్రదర్శన కారకులైన జనసేన పార్టీ యరంశెట్టి హరిబాబు రాయల్ కి మెగా అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వారి టీం సభ్యులు, సంతోషం వ్యక్తపరుస్తూ, జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ, యర్రంశెట్టి హరిబాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు, అదేవిధంగా రాజంపేట, రైల్వే కోడూరు నందు, థియేటర్లలో, బ్యానర్ ఫ్లెక్సీలను, చిత్రంపై అభిమానులు ఫోటోలు వేయించడం జరిగినది .

# ఒంటిమిట్టలో బస్టాండ్ ఎక్కడ?



**(మొదటి పేజీ తరువాయి)**కొన్ని బస్సులు రామాలయం దగ్గర ఆగితే మరికొన్ని బస్సులు ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ దగ్గర అవుతున్నాయి. మరి కొన్ని బస్సులు అయితే హరిత హోటల్ దగ్గర కూడా ఆగుతున్నాయి. మరి కొన్ని బస్సులు టూరిజం పోలీస్ స్టేషన్ దగ్గర కూడా ఆగుతున్నాయి. బస్సులు ఎక్కడ ఆగుతాయో తెలియక ప్రయాణికులు పరుగులు పెడుతున్నారు. మరి ఎందుకిలా అంటే మండల కేంద్రమైన ఒంటిమిట్టకు ఆర్టీసీ బస్సు షెల్టర్ లేదా ఇక రాదా అనే అయోమయంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. అంతేకాకుండా టాయిలెట్ల సదుపాయం లేక ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వారు దృష్టిలో ఉంచుకుని ఒంటిమిట్టకు బస్టాండు మరియు టాయిలెట్ల సౌకర్యాన్ని కల్పిస్తారని ఒంటిమిట్ట మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మదనపల్లె జిల్లా ఏర్పాటుపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించడం హర్షణీయం

### - డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మదనపల్లి ట్రాఫిక్ సమస్యలపైన మరియు మదనపల్లిను జిల్లా కేంద్రం ఏర్పాటుపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంపై ది టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రాఫిక్ సమస్యపై పోరాడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయంపై మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా శాసనసభ సమావేశాల్లో రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తూ పెరిగిన జనాభా నేపథ్యంలో మదనపల్లి రోడ్లు విస్తరణ చేయాలని ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకోరావడం,మదనపల్లెను జిల్లా కేంద్రం చేయాలని కోరడం పట్ల అభినందనలు తెలిపారు. మదనపల్లె ప్రజానీకం తరపున ధన్యవాదాలు తెలుపుతూ మదనపల్లిలో ఉన్న అవుట్ పోస్టును పూర్తిస్థాయి ట్రాఫిక్ పోలీస్ స్టేషనుగా మంజూరు చేయించాలని మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో కలసి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలను కూటమి ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి కొండవాండ్ల పల్లి క్రాస్ రోడ్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈర్ల.రాజు(28) మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు నారాయణరెడ్డి పల్లె గ్రామం ముద్దినేని వడ్డేపల్లి కు చెందిన ఈర్ల రాజు కొండవాండ్లపల్లె వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో టైర్ పంచారు షాపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సొంత పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా కొండావాండ్లపల్లి క్రాస్ రోడ్ సమీపంలో రోడ్డుపై ఎటువంటి సిగ్నల్స్ లేకుండా లారీ ఆగి ఉండడంతో ఢీకొన్నట్లు తెలిపారు ప్రమాదంలో రాజు మృతి చెందినట్లు తెలిపారు రాజు భార్య మంజుల ఇద్దరు కుమారులు కలరు పిల్లలు ఇరువురు చిన్న వయసు వారు కావడంతో ఇంటి యజమాని మృతిచెందడంతో ముదినేని వడ్డీ పల్లెలో విషాదఛాయలు అనుముకున్నాయి

**మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు**

సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లె గ్రామం ముదినేని వడ్డేపల్లి కి చెందిన ఈర్లరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రస్తుత దహన సంస్కరణలకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.
కడప.చెన్నై జాతీయ రహదారిలో త్రుటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

## ఓజి విజయవంతమైన వేళ జగదీష్,నవాజ్ ఆధ్వర్యంలో అన్నదానం

### - ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నేత రాందాస్ చౌదరి



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమా ఓజి విడుదలైన వేళ మదనపల్లిలో టిఎన్ నాగిరెడ్డి వీధిలో అభిమానులకు జనసేన పార్టీ నాయకులు నాయుని జగదీష్,నవాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,మార్కెట్ కమిటీ ఛైర్మెన్ జంగాల శివరాం హాజరయ్యారు. నాయని జగదీష్,నవాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం విడుదలైన ఓజి సినిమా విజయవంతం కావాలని,శాంతి జరగాలని పొట్టేల్ కొట్టి అన్నదానం చేశారు. పది సంవత్సరాల తరువాత తెలుగు చలనచిత్ర చరిత్రలోనే సుస్థిరంగా నిలిచిపోయే సినిమా ఓజి ఇంత పెద్ద హిట్ ఇచ్చిన చిత్ర యూనిటుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శుభ సమయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని గంగారపు రామదాసు చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు రోనూరు బాబు,టౌన్ సెక్రటరీ మేకలచెరువు అర్జున,వీర మహిళ సుహాసిని, కుమార్,సత్య,షఫీ,పవన్,కుశల్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అసత్య ఆరోపణలతో కార్యకర్తలపై నమోదు చేసిన

## కేసులు తొలగించండి : ఎమ్మెల్యే నల్లారి



**కేవి పల్లి మేజర్ న్యూస్:** 1962 సంవత్సరం నుండి రాజకీయంలో ఉన్న ఓ ప్రసిద్ధ కుటుంబం నల్లారి కుటుంబం అని ఎలాంటి కేసులు లేని మాపై జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అంటూ అక్రమ కేసులు నమోదు చేశారని, యాక్టివ్ గా ఉన్న తెలుగుదేశం పార్టీని నమ్ముకుని జెండా మోసిన నాయకులు, వందల మంది కార్యకర్తలపై కూడా అసత్య ఆరోపణలతో అక్రమ కేసులు నమోదు చేయడం జరిగిందని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో గెలవడానికి నాయకులు కార్యకర్తల్ని అడ్డు తొలగించుకోవాలన్న ఉద్దేశంతో ప్రచారంలో పాల్గొనక పోయినా ఇండ్ల దగ్గర ఉండే వారి పైన కూడా కావాలనే కక్షతో కేసులు నమోదు చేశారని అసెంబ్లీలో ఆయన తెలియజేశారు. న్యాయవాదుల ద్వారా న్యాయస్థానంలో ముందస్తు బెయిల్ కు దరఖాస్తు కోవడంతో సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ రద్దు కోసం ప్రయత్నాలు చేశారని అయినా న్యాయమే గెలిచిందని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా, ఉమ్మడి చిత్తూరు జిల్లా లోనే కాకుండా రాయలసీమ ప్రాంతం పలు నియోజకవర్గాల్లో అనవసరమైన కేసులు నమోదు చేసి కార్యకర్తలకు తీవ్ర ఇబ్బందులు గురి చేశారని ఆయన గుర్తు చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి నాయకులు, కార్యకర్తల కష్టాన్ని గుర్తించి వారిపై ఉన్న కేసులను తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు.

**స్పందించిన రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత**

కార్యకర్తలపై చార్జి సీటు వేసినంత మాత్రాన అయ్యేది ఏమీ లేదన సాక్షాధారాలు లేని కేసులు న్యాయస్థానంలో నిలబడవని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్యకర్తలపై కేసులు తొలగించి విముక్తి కలిగిస్తామని ఆమె తెలిపారు.

## వాతావరణ శాఖ హెచ్చరిక



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రజలకు విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఆరు దినములు పాటు ఏపీవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. 26, 27 తేదీల్లో కోస్తాలో చాలా చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయంది. గురువారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని అది రేపటికి వాయుగుండంగా మారే అవకాశముంద న్నారు. వాతావరణ శాఖ అధికారులు పశ్చిమ దిశగా ప్రయాణిం చనున్న వాయుగుండం సెప్టెంబర్ 27 నాటికి దక్షిణ ఒడిస్సా, ఉత్తర కోస్తా తీరాన్ని తాకనుంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం శ్రీకాకుళం పారావతీపురం మన్యం విశాఖ అనకాపల్లి అల్లూరి ఏలూరు వెస్ట్ గోదావరి పల్నాడు ఎన్టీఆర్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. 26న ఏలూరు, వెస్ట్ గోదావరి గుంటూరు పల్నాడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా ఆయా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. కోస్తాలో మిగిలిన జిల్లాలు పల్నాడు వైయస్సార్ కడప అన్నమయ్య కర్నూలు నంద్యాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడతాయంది. అదే విధంగా 28, 29 తేదీల్లోనూ భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని వేటకు వెళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాలని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం సూచించింది. దీనివల్ల రాష్ట్రంలోని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు.

## స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కడప. చెన్నై జాతీయ రహదారి. ఒంటిమిట్ట చెర్లోపల్లి సమీపంలో. TS08UG1549. నెంబరు గల లారీ బోల్తా పడింది. ఈ వాహనము అల్యూమినియం లోడుతో తిరుపతికి వెళుతూఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో డ్రైవర్ వీరభద్రయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. లారీ రోడ్డులో బోల్తా పడడంతో చాలావరకు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వెంటనే ఒంటిమిట్ట నుండి అంబులెన్స్ రావడంతో డ్రైవర్ కు ట్రీట్మెంట్ చేశారు డ్రైవర్ను వివరణ కోరగా టైరు పగలడం వలన ఈ ప్రమాదం సంభవించిందని వీరభద్రుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడని అన్నారు.

## మహిళ విషయమై ఇరువర్గాల ఘర్షణ

**మదనపల్లి టౌన్, మేజర్ న్యూస్:** ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. పోలీసు కథనం మేరకు.. మాలేపాడు పంచాయతీ, దొనబైలుకు చెందిన శంకరప్పనాయుడు భార్య మల్లీశ్వరి అదే గ్రామానికి చెందిన డి. వెంకట్రమణ కుమారుడు రామకృష్ణ తో పొలంలో చనువుగా ఉండినది. ఈ సమయంలో పొలానికి వెళ్లిన శంకరప్పనాయుడు, తమ్ముడు వై.వెంకట్రమణలు గమనించి రామకృష్ణపై దాడికి యత్నించారు. సమాచారం తెలుసుకున్న రామకృష్ణ తండ్రి డి. వెంకట్రమణ కత్తితో పొలానికి వెళ్ళి తన కుమారుడిపై దాడికి యత్నించిన శంకరప్పనాయుడు, వెంకట్రమణ లపై దాడి చేస్తాడు. వారు ప్రతిఘటించి ప్రతిదాడి చేస్తారు. మల్లీశ్వరి అడ్డుకోవడంతో ఆమెపై దాడి జరుగుతుంది. ఈ సమయంలో రామకృష్ణ పరారు కావడంతో ఈ దాడిలో నలుగురు గాయపడ్డారు. బాధితులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.



# మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం



ఎస్పీ ధీరజ్ కునుబిల్లి చేతుల మీదుగా చెక్కును అందజేత

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మదనపల్లి సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు బి. ఈశ్వర్ నాయక్ విధులకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనతో అతని కుటుంబం దుఃఖసంద్రంలో మునిగిపోయింది. కుటుంబానికి అండగా నిలిచేందుకు అన్నమయ్య జిల్లా హోంగార్డులు ముందుకొచ్చారు. తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారు. మొత్తం రూ. 2,32,172 సమకూర్చి ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎస్పీ ద్వారా కుటుంబానికి అందజేశారు. ఈ చెక్కును జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తన కార్యాలయంలో మరణించిన హోంగార్డు భార్య వి. లక్ష్మీబాయి కి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ విధి నిర్వహణలో సహచరులను కోల్పోవడం మా పోలీస్ కుటుంబానికి చాలా బాధాకరం. హోంగార్డు బి. ఈశ్వర్ నాయక్ మరణం మాకు వ్యక్తిగత నష్టం. అయితే ఇలాంటి సందర్భాల్లో సహచరులు కుటుంబానికి అండగా నిలవడం ఒక గొప్ప సంప్రదాయం. హోంగార్డులు తమ ఒక రోజు అలవెన్స్‌ను విరాళంగా ఇవ్వడం మానవతా విలువలకు నిదర్శనం. పోలీసులు కేవలం చట్టాన్ని కాపాడేవారు మాత్రమే కాదు, ఒకరికి ఒకరు అండగా నిలిచే కుటుంబం. ఈ చెక్కు మొత్తం ఆయన కుటుంబానికి అంద జేయడం ద్వారా, వారికీ ఆర్థిక సహాయం అందుతుందన్నారు. కానీ, మా నిజమైన సహాయం వారికి ఎప్పటికీ అందించే సానుభూతి, అండ. పోలీసు విభాగం ఎల్లప్పుడూ బాధిత కుటుంబంతో ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, ఆర్ఎస్ఐ శ్రీనివాసులు, ఏఆర్ఎస్ఐ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ జయకుమార్, బాధిత కుటుంబ సభ్యులు, హోంగార్డులు పాల్గొన్నారు.

# కోలాట బృందానికి చీరలు పంపిణీ చేసిన కల్పన రెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలం వేపూరు కోట పంచాయతీ హరిజనవాడలో నూతనంగా కోలాటం నేర్చుకున్న బృందానికి మహిళ కళామణులకు తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పన రెడ్డి కోలాట బృందానికి నూతన చీరలను కానుకగా ఇచ్చి మహిళ కోలాట బృందానికి అందజేసి ప్రోత్సహించారు. ఇలాగే మహిళలలోతమవివిధకళలనుఅభివృద్ధిచూపి నిరూపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలోవారితోపాటు కోలాట బృందం గురువులు పాల్గొన్నారు.



# దసరా ఉత్సవాలకు జెసిబి వేణు విరాళం

– ఘనంగా సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** పొన్నీటిపాళ్యం పంచాయతీ, చిప్పిలి రామాలయం వీధిలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం టిడిపి యువ నాయకులు, జెసిబి వేణుగోపాల్ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఏడాది చిప్పిలిలో దుర్గాదేవి దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆన వాయితీ అన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఉత్సవాలకు ఈ ఏడాది అద్భు తమైన ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. దుర్గాదేవి చల్లని ఆశీస్సులతో, ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, నియోజకవర్గం సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలకు తనవంతుగా రూ. 15 వేలును ఉత్సవ కమిటీకి అంద జేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా



ఉత్సవకమిటీసభ్యులు జెసిబి వేణును పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పొన్నిటిపాళ్యం పంచాయతీలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు ముందుంటారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో సద్దల చెంద్రాయుడు, పోలిశెట్టి వెంకట రమణ, సిద్ధప్ప, దేవేంద్ర, పెద్దోడు, మురళి, విశ్వనాథ, శేషు, రజిని, బండి అమర మరియు చిప్పిలి గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ యాప్ శ్రీరామరక్ష

కార్యకర్తల సంక్షేమానికై యాప్ విడుదల చేసిన మాజీ సీఎం వై.ఎస్ జగన్

మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హర్షం





**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు డిజిటల్ బుక్ శ్రీరామరక్ష అని మదనపల్లి వైసిపి సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ యాపును మాజీ ముఖ్య మంత్రి, వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు వై.ఎస్ జగ న్మోహన్ రెడ్డి విడుదల చేయడంపైన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం సేవలు అందించే కార్యకర్తలకు అండగా ఉండాలనేది వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయంగా డిజిటల్ బుక్ యాప్ ఆవిర్భావం జరిగిందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఆద్వర్యంలో తాడేపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో వైఎస్ ఆర్సిపికి అండగా నిలిచిన శ్రేణులకు, కార్య కర్తలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తిం చడం కోసం డిజిటల్ బుక్ యాపును తీసుకు వచ్చారని, అందులో వారు ఎదుర్కొన్న అక్రమ కేసులుఇబ్బందులను నమోదు చేసు కుని వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలి పారు. భవిష్యత్తులోవైఎస్ఆర్సిపి పార్టీ అధికా రంలోకి వచ్చిన అనంతరం కార్య కర్తలను పార్టీ శ్రేణులను ఇబ్బంది పెట్టిన వారిపై చట్టపరంగా విచారించి చర్యలు తీసుకునేలా చట్టపరంగా విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందనే భరోసానిచ్చారన్నారు.

# స్వచ్ఛత హీ సేవ – స్వచ్ఛ వోత్సవ్ 2025



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట పురపాలక సంఘం నందు గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా, స్వచ్ఛత హీ సేవ – స్వచ్ఛ వోత్సవ్ 2025" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజంపేట పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు ఆదేశా ల మేరకు సాయి నగర్ సచివాలయ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగింది. 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్' (ఒక రోజు, ఒక గంట, ఒకేసారి) అనే నినాదంతో నిర్వహి ంచిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను తొలగిం చారు. ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. శ్రీనివాసులు , ఆర్టీసీ డిపో మేనేజర్ (ఇంచార్జ్) శ్రీమతి మాధవి లత , శానిటరీ ఇన్స్పెక్టర్(ఇంచార్జ్) శ్రీ బి. హర్షవర్ధన్ శాని టేషన్‌సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, మెప్మా మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను, పబ్లిక్ ప్లేస్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంతేకాకుండా ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ రకంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్‌కు సహకరి ంచాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ – 2025

– హాజరైన ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు



**మదనపల్లె రూరల్, మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం వారు గురువారం ఇంటర్నల్ హ్యాకథాన్ ఫర్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) – 2025ను నిర్వహించింది. ఇందులో 2వ, 3వ 4వ సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. వారు వివిధ రియల్-టైమ్ సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న ప్రాజెక్ట్ ఆలోచనలు మరియు సాంకేతికత ఆధారిత పరిష్కారాలతో ముందుకు వచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కరస్పాండెంట్ సెక్రటరీ ఆర్. రామమోహన్ రెడ్డి, అధ్యక్షుడు ఎం. నాగ మల్లా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల మరియు ఏఐ అండ్ డీఎస్ విభాగం ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఆర్. మహమ్మద్ షఫీ ఎస్పీఓసీ – ఎస్ఐహెచ్ ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని ప్రముఖులు ప్రశంసించారు. నేటి సాంకేతికత ఆధారిత ప్రపంచంలో సృజనాత్మకత, ఆవిష్కరణ జట్టు కృషి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి మాట్లాడుతూయువమనస్సులను భిన్నంగా ఆలోచించడానికి వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సహకారంతో పనిచేయడానికి ఒకవేదికగా హ్యాకథాన్‌ల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ పాల్గొన్న వారిని ప్రేరేపించారు. ఆవిష్కరణ ప్రయోగశాలలకే పరిమితం కాదని, ప్రయోగాలు చేయడానికి, నేర్చుకోవడానికి మరియు స్వీకరించడానికి ఇష్టపడటం నుండి ఉద్భవించిందని ఆయన నొక్కిచెప్పారు. జాతీయ స్థాయిలో తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు సమాజం మరియు దేశం యొక్క విస్తృత అభివృద్ధికి దోహదపడే పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఈ అవకాశాన్ని ఒక మెట్టుగా ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. ఆయన ప్రోత్సాహకరమైన మాటలు పాల్గొనేవారిలో విశ్వాసాన్ని నింపాయి మరియు భవిష్యత్ దృక్పథంతో వారి ఆలోచనలను మెరుగుపరచుకోవడానికి వారిని ప్రేరేపించాయి. ఈ కార్యక్రమానికి మరింత విలువను జోడిస్తూ, మదనపల్లెలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, సీఎస్ఈ (డేటా సైన్స్) విభాగం అధిపతి డాక్టర్ ఎస్. కుసుమ జ్యూరీ సభ్యులలో ఒకరిగా వ్యవహరించారు. ఆమె పాల్గొనేవారికి నిర్మాణాత్మక అభిప్రాయాన్ని అందించింది మరియు బృందాలు ప్రదర్శించిన వినూత్న స్ఫూర్తిని ప్రశంసించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల, ఇంటర్నల్ హ్యాకథాన్‌లో చురుకుగా పాల్గొన్నందుకు విద్యార్థులందరినీ అభినందిం చారు. వినూత్నంగా ఆలోచించడం, సహకారంతో పని చేయడం వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించగల పరిష్కారాలను రూపొందించడానికి ఇటువంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు. విద్యార్థుల ఉత్సాహాన్నిఆయనఅభినందించారు. అంకితభావం విశ్వాసంతోవారిఅభ్యాసం, సృజనాత్మకత ఆవిష్కరణల ప్రయాణాన్ని కొనసాగించడానికి వారిని ప్రేరేపించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. మహమ్మద్ షఫీ మాట్లాడుతూ జాతీయ పోటీకి తమను తాము సిద్ధం చేసుకుంటూ విద్యార్థులు తమ సాంకేతిక చతురత, సమస్య పరిష్కార సామర్థ్యాలుసహకార స్ఫూర్తిని ప్రదర్శించడానికి ఇంటర్నల్ హ్యాకథాన్ ఒక అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జరిగిన ఇంటర్నల్ హ్యాకథాన్ సృజనాత్మకత ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన ప్రదర్శన, దాని విద్యార్థులలో పరిశోధన, ఆవిష్కరణ సామాజిక సహకారం యొక్క సంస్కృతిని పెం పొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది.



# అన్నమాచార్య యూనివర్శిటీలో ఎన్సీసీ సెలెక్షన్ క్యాంప్ విజయవంతంగా నిర్వహణ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్శిటీలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం విశిష్టమైన ఎన్సీసీ సెలెక్షన్ క్యాంప్ నిర్వహించబడింది. దేశసేవా భావన, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించడానికి ఈ ఎంపిక శిబిరం గొప్ప వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి 5(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్సీసీ, తిరుపతి నుండి అధికారులు విచ్చేసి ఎంపిక ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంజు వాధ్వా, నైబ్ సుబేదార్ యు. వెంకటేష్, గర్ల్ కేడెట్ ఇన్‌స్ట్రక్టర్ బి. అర్చన ప్రత్యక్ష పర్యవేక్షణ వహించారు.క్యాంప్‌లో మొత్తం 218 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, వారిలో 71 మంది ప్రతిభావంతులు ఎంపిక చేయబడ్డారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, నాయకత్వ నైపుణ్యాలను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంజు వాధ్వా మాట్లాడుతూ, "ఎన్సీసీ ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగంలో సేవా అవకాశాలు, ఆరోగ్య పరిరక్షణలో ప్రయోజనాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. అందుకే ఎన్సీసీని ఒక గొప్ప వేదికగా ఉపయోగించుకోవాలి" అని అన్నారు.ఈ ఎంపిక కార్యక్రమానికి అన్నమాచార్య యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి, వైస్ చైర్మన్ సి. యెల్లారెడ్డి, ఏఐటిఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.కార్యక్రమాన్నివిజయవంతంగా సమన్వయం చేసినవారు అన్నమాచార్య యూనివర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. నాగముని మరియు %చీజజ జూ% ఎన్. దీప్తి. డీన్స్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్స్‌అధ్యాపకులు కూడా ఈ కార్యక్ర మంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.







# దళిత గిరిజనుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపిస్తాం

కలకడ మండల తాహసిల్దార్ మహేశ్వరి బాయ్



**కలకడ,మేజర్‌న్యూస్:** గురువారం కలకడ మండలంలో విజిలెన్స్ అండ్ మనటరీ కమిటీ మీటింగ్ ను కలకడ మండల తాసిల్దార్ మహేశ్వరి బాయ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు వారి వారి సచివాలయాల్లో ఉంటూ దళిత గిరిజన సమస్యలను దళిత గిరిజన అర్జీదారుల సమస్యలను విని మీ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మీ పరిధిలోని లేని వాటిని ఎమ్మార్వో కార్యాలయానికి పంపాలని మండల రెవెన్యూ అధికారులకు సూచిచారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని డిపార్ట్మెంట్ల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.దళిత,గిరిజన ప్రజలు,నాయకులు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని ఆయా డిపార్ట్మెంట్లకు సంబందించిన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు ప్రజలు పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గుడిసెలపాటి వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ నాయకులు ముదిపేడు శ్రీనివాసులు, , ముస్టూర్ హరి, కే రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# వారాహి అలంకరణలో అమ్మవారు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు కుంకుమార్చనతో ప్రత్యేక అలంకరణగా చేసి ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దేవి

– అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (దసరా) శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలోభక్తులకు దర్శనమిచ్చారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పూనగంటి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు కన్నులపండుగలా కొనసాగుతున్నాయి.పెద్దఎత్తున అమ్మవారి భక్తులు,పుర ప్రజలు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృప కటాక్షానికి పాత్రలవుతున్నారు.దసరా వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు,హెూమాలు,అభిషేకాలు కొనసాగుతున్నాయి.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలను సమన్వయంతో వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.అలాగేభవానిసంఘంవారిచేగాజుల అలంకరణ చిన్నారులచే నృత్య ప్రదర్శన జరిగింది.ప్రెసిడెంట్ మాకం పద్మావతమ్మ ,సెక్రటరీ బైసాని పుష్పలతల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అదే క్రమంలో సారె కార్యక్రమంశేషమహల్‌ఏరియా,ఎన్.వి.ఆర్.వీధి,కొత్తఇండ్లు వివేకానంద నగర్, మోతీ నగర్,నెహ్రూనగర్ల మీదుగా నిర్వహించారు.శుక్రవారం ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వీర్ల రాజుకు శ్రీకాంత్ రెడ్డి నివాళి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లెమండలం నారాయణ రెడ్డిగారిపల్లె గ్రామం ముద్దినేనివడ్డెపల్లె కు చెందిన గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు వీర్ల పెద్ద రమణయ్య కుమారుడు రాజు (28) గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం ముద్దినేనివడ్డెపల్లెలో వీర్ల రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.వారి కుటుంభానికి తోడుగా వుంటామన్నారు.డిసిసిబి మాజీ డైరెక్టర్ సేఠ్ వెంకట్రామి రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, బిసి నాయకుడు శివశంకర్ యాదవ్, శ్రీనివాసులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



# ఊబకాయం పెనుభూతం

మంచి ఆహారంతో పిల్లలకు ఆరోగ్యం – పోషక విలువలతో ఆరోగ్యం మన చేతుల్లోనే

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పిల్లల్లో ఊబకాయం పెనుభూతమని, మంచి ఆహారంతో పిల్లలకు ఆరోగ్యం లభిస్తుందని, పోషక విలువలు తీసుకోవడం వలన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే ఆహారంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని సిడిపిఓ సరళ దేవి తెలియజేశారు.పుల్లంపేట మండలం లోనీ కోనయ్య గారి పల్లి అంగన్వాడి కేంద్రం మరియు సీతారాంపేట అంగన్వాడీ కేంద్రంలో ఈ రోజు 8 వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ రేణుక , అసిస్టెంట్ సిడిపిఓ సరళ దేవి, మాట్లాడుతూ పిల్లలు జంక్ ఫుడ్, పోషక విలువలు లేని ఆహారం తీసుకోవడం వలన, వ్యాయామం చేయకపోవడం వలన ఊబకాయం వస్తుందని తెలియచేశారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు పావుష్టికి ఆహారంతో పాటు వారి కి అన్ని విధాల ఆరోగ్యాన్ని అందించే కూరగాయలు, పండ్లు, వివిధ రకాల పోషక విలువలు కలిగిన పదార్థాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలను కూడా చైతన్య పరచాలని వారు తెలియజేశారు. పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టవద్దు అని,మంచి పోషకాహారం తీసుకోవాలని చెప్పారు,అక్కడ రంగోలి నీ గ్రామస్థులకు చూపించి, ఊబకాయం పిల్లవాడు, ఆరోగ్యకరమైన పిల్లవాడు గురించి తెలియచేశారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు జయలక్ష్మి, పార్వతి మరియు మండల పరిధి లోని అంగన్వాడీ టీచర్ లు,గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.



# స్వచ్ఛతను ప్రజలందరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వచ్ఛతను ప్రజలందరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా ప్రజలందరికీపిలుపునిచ్చారు.స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద నుండి మార్కెట్ యార్డ్ వరకు రోడ్లను, కాలువలను శుభ్రపరిచే కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులతో పాటు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్‌సాథ్ అని నినాదంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా పరిశుభ్రతడ్రైవ్ కార్యక్రమంలో ప్రజలందరూ శ్రమదానం చేసి భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు వివిధ రకాలైన పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందనితెలిపారు.ఈ కార్యక్రమాలలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీఓలు, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ ప్రజలంతా కలసి ఒక గంట శ్రమదానం చేసి శుభ్రత కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి నెల మూడో శనివారం ముఖ్యమంత్రి కూడా వేర్వేరు జిల్లాల్లో పాల్గొని ప్రజలకుప్రేరణనిస్తున్నారు. కోట్లాది ప్రజలు దేశవ్యాప్తంగా పాల్గొని,తమప్రాంతాలను,పరిసరాలనుశుభ్రంగా ఉంచుతూ ఒక అందమైన వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛత ఒక్కరోజు లేదా ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే కాకుండా ప్రతిరోజు జీవనశైలిలో భాగంగా కొనసాగాలని తెలిపారు. ఘన వ్యర్థ పదార్థాలను ప్రతి కుటుంబం జాగ్రత్తగా తొలగించాలని, డోర్ టు డోర్ చెత్త సేకరణ విషయంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులను





చెత్త సేకరించుటకు రోజు వస్తున్నారా, లేక వారానికి ఒకసారి వస్తున్నారా, ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నారని తదితర సమస్యల గురించిఆరా తీశారు. వ్యాపారస్తులు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అదేవిధంగా వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఇంటి దగ్గర నుంచే బ్యాగులు తీసుకెళ్లాలన్నారు. దీంతో ప్లాస్టిక్ బ్యాగులు తిరిగి మన ఇంటికి రావని, మన పరిసరాలు అపరిశుభ్రం కావన్నారు. ప్లాస్టిక్ ను కాల్చి వేయడం వల్ల వాటి నుంచి వచ్చే రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మనకు ఎటువంటి చెడు వ్యసనాలు లేనప్పటికీ మనం చేస్తున్నటువంటి పనులు అపరిశుభ్రత వాతావరణం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్ రవి, ఎల్ డి ఎం ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆరోగ్యకర ఆహారాల అందించాలి



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం లోని సీతారాంపేట బిసి కాలనీ,అంగన్వాడీ కేంద్రంలో 8వరాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఈ కార్యక్రమం లో సిడిపిఓ మేడమ్ రేణుక మాట్లాడుతూ పిల్లల్లో ఊబకాయం గురించి తెలియచేశారు,పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టవద్దు అని,మంచిపోషకాహారంతీసుకోవాలనిచెప్పారు,అక్కడ రంగోలి నీ గ్రామస్థులకు చూపించి, ఊబకాయం పిల్లవాడు,ఆరోగ్యకరమైన పిల్లవాడు గురించి తెలియచేశారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు జయలక్ష్మి, పార్వతి మండల పరిధి లోని అంగన్వాడీ టీచర్ లు,గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## దేవి నవరాత్రులు సందర్భంగా 11 దినములు పాటు గొప్పగా అన్నదానం





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ నేతృత్వంలో గంగమ్మ తల్లి దేవాలయం వద్ద 11దినములు పాటు అన్నదాన కార్యక్రమాలు చేపడతామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా మొదటి దినం కామిశెట్టి గోపి కుటుంబసభ్యుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయలు హాజరయ్యారు.దేవి నవరాత్రులు సందర్భంగా స్థానిక పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ నేతృత్వంలో శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద 22వ తేదీ నుండి 2వ తేదీ వరకు 11 దినముల పాటు ప్రతి మధ్యాహ్నం ఏర్పాటుచేయగాఇందులో 4వ రోజు కామిశెట్టి గోపి కుటుంబసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు గురువారం శ్రీ గంగమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు , దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణమండపంద్వారాచేపట్టామని దసరా ఉత్సవాలు సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి దినంమధ్యాహ్నం నుండి ఈ అన్నదాన కార్యక్రమం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీబత్యాలచంగల్ రాయలుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, దాతలు భక్తులు పాల్గొన్నారు.

## మంగంపేటలో వివాహానికి హాజరైన ముక్కా వరలక్ష్మి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో మోడి శ్రీనివాసులు , విజయమ్మ ల పుత్రుడు వినయ్ కుమార్ నందినిల వివాహానికి హాజరైన ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మంగంపేట నీరుంపల్లిలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానము నందు జరిగిన వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంగంపేట టిడిపి నాయకులు తల్లెం రమణారెడ్డితో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## టి.బి.పేషంట్ల దత్తతకు బి.టి.కళాశాల అధ్యాపకుల ఆసక్తి

- డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ రఫీ ప్రశంసలు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) దినోత్సవం టి.బి.వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇంచార్జి డాక్టర్ మలిగి రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగింది.మదనపల్లి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలోని వైద్య బృందం కళాశాలకు విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు టి.బి.వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ టి.బి వ్యాధి ఊపిరితిత్తులకే కాకుండా ఇతర శరీర భాగాలకు కూడా సోకి అనేకమైన అనారోగ్యాలకు దారి తీస్తుందని అందువల్ల టి.బి.సోకకుండా జాగ్రత్త పడాలని తెలియజేశారు.నిజానికి ప్రతి మనిషిలోనూ టి.బి వ్యాధికారక క్రిములు కొద్ది మోతాదులో ఉంటాయని,కానీ మనలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉండడం వలన అది బయటపడి దాని ప్రభావం చూపలేదని పేర్కొన్నారు.అందువల్ల మనం మంచి పోషకాహారం తీసుకుంటే టి.బి వ్యాధి కారక క్రిములు మనల్ని ఏమీ చేయలేవని,అందుకే మన భారత ప్రభుత్వం టి.బి రోగులకు ప్రధాన మంత్రి పోషణ యోజన పథకం కింద ప్రతి నెలా రూ.1000 చెల్లిస్తోందని వెల్లడించారు.ఇంకా ఆయన టి.బి.సంబంధించి అనేకమైన విషయాలు వివరించి చెప్పి మనమంతా అప్రమత్తంగా ఉండి టి.బి.ముక్త్ భారతాన్ని సాధించుకొందామని పిలుపునిచ్చారు.కళాశాల ఎన్.ఎస్.ఎస్ కో - ఆర్డినేటర్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ తాను ఒక టి.బి. పేషెంట్ని దత్తత తీసుకుని వారికి ఆరు నెలలపాటు నెలనెలా రూ. 500/- అందజేస్తానని ప్రకటించారు. సభాధ్యక్షులుఅధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి మాట్లాడుతూ తాను 5 మంది టి.బి.రోగులను దత్తత తీసుకొని డబ్బు అందజేస్తానని ప్రకటించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డి,ఇతర అధ్యాపకులు,పలువురు మదనపల్లె వైద్య సిబ్బంది,పెద్ద సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం స్వనిధి 2.0 లోకకళ్యాణ్ చిరువ్యాపారులకు ఎంతో ఉపయుక్తం

– రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు ఋణాలు – అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం స్వనిది 2.0 'లోక కళ్యాణ్ మేళా' పథకం గురువారం మెప్మా కార్యాలయం నందు వీధి విక్రయ దారులకు మునిసిపల్ కమీషనర్ ప్రమీల అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వనిది 2.%ూ% లోక కళ్యాణ్ పథకం ద్వారా వీధి విక్రయదారులు,చిన్న వ్యాపారాలు చేసుకోనే వారికి పీఎం స్వనిధి లబ్దిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ పథకము ద్వారా రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు ఋణాలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మొదటి విడత రూ.10 వేల నుండి రూ.15 వేలు,రెండవ విడత రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు,మూడవ విడత రూ.50 వేల వరకు పెంచినట్లు తెలిపారు.అర్హులైన వీధి విక్రయదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంతవరకు ఋణాలు పొందని అర్హత గల నూతన లబ్దిదారులు రుణాలకు దరఖాస్తులు చెసుకొవచ్చునని ఇందుకోసం మెప్మా ఆఫీస్ నందు సంప్రదించవలసిందిగా తెలిపారు. అర్హత గల వారికి,వారి అర్హత మేరకు వెంటనే ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బాగంగా వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది.ఇందులో యూనియన్ బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జనశ్రీ బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,ఒక దేశం ఒక రేషన్ కార్డు,జనని సురక్ష యోజన,పీఎం మాతృవందన యోజన,పథకంలో పొందవచ్చునని తెలిపారు.ఈ మెప్మా సీఎంఎం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వీధి విక్రయదారులు అధికంగా డిజిటల్‌లావాదేవీలు (యూపీఐ) జరుపవలఎనదిగా కోరారు.ఇందువల్ల వారికి కాష్ బ్యాక్ కూడా వస్తుందని సూచించారు.ప్రతి చిరు వ్యాపారి పీఎం స్వనిధి క్రింద నమోదు కావలెనని మెప్మా సిబ్బందికి సూచించారు.అతి తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జేబివై,సురక్ష భీమా యోజనలో అందరు నమోదు చేసుకొవాలన్నారు. పట్టణంలో ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసి అందులోనే వ్యాపారం చేయవలెనని సూచించారు. బయటదొరికే వడ్డీ వ్యాపారస్తుల నుండి విముక్తి పొంది, బ్యాంకుల ద్వారా మాత్రమే పీఎం స్వనిది 2.0ద్వారాఋణంపొందిసక్రమ వాయిదా పద్ధతిలో చెల్లించి ప్రభుత్వం అందించే అన్ని రాయితీలను పొందవచ్చు నని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్‌సీఐమస్తాన్,లేబర్‌ఆఫీసర్ ఇర్ఫాన్ హుస్సేన్, అన్నమయ్య మెప్మా టీఈ నాగరాజు, ఇండియన్ బ్యాంకుమేనేజర్ సిద్దార్థ నాయక్, ఎస్.బి.ఐ ఫీల్డ్ ఆఫీసర్ గురుప్రసాద్, మేనేజర్, వివిధ బ్యాంకు మేనేజర్లు,మధుసూదన్ రెడ్డి,మెప్మా సీఎంఎం, సిఓలు,సిబ్బంది,వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

# మాధవరం పీహెచ్సీలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలం లోని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ సెంటర్ పరిధి గ్రామాలలో ప్రతిరోజు వైద్య శిబిరాలను నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగానే గురువారం మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఇందుకుగాను కడప రిమ్స్ ఆస్పత్రి నుంచి కంటి పరీక్షలు, జనరల్ మెడిసిన్, చిల్డ్రన్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్ వైద్యులు ఇక్కడ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. అంతేకాకుండా టిబి.లెప్రసీ, మలేరియా వంటి వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనకల్పించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భవతులకు మంచి ఆహారం తీసుకుని రక్తహీనతను నివారించినప్పుడే సుఖ ప్రసవం జరుగుతుందన్నారు. సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయడం వల్ల ఏడు రకాల వ్యాధులను నిర్మూలించవచ్చునన్నారు. గ్రామీణ స్థాయిలో ఉన్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు సకాలంలో వైద్య పరీక్షలు చేసుకుని సరైన సమయంలో చికిత్స పొందాలన్నారు. కీటక జనిత వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్లు సుబ్బరాయుడు తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ అధికారులు, వైద్యాధికార సిబ్బంది గర్భవతులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ నిఖిల, డాక్టర్ అబ్దుల్ కలీఫ్, డాక్టర్ సుశిత, డాక్టర్ పెంచలయ్య,డాక్టర్‌రవికిషోర్,డాక్టర్ శ్యామల, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ కళావతి, సూపర్వైజర్ రమణయ్య, హెల్త్ ఎజుకేటర్ శ్రీదేవి, ఐసిడిఎస్ సిడిపిఓ జయవాణి, అసిస్టెంట్ సిడిపిఓశోభారాణి,సూపర్వైజర్ శ్రీవిద్య,ఆరోగ్యకార్యకర్తలు,ఆశా వర్కర్లు, అంగ న్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# చనిపోయాక కూడా ప్రాణదాతగా నిలిచిన వంశీధర్ రెడ్డి

వంశీధర్ మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలానికి చెందిన అరవీటివాండ్లపల్లె గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గొట్లమిట్ల వంశీధర్ రెడ్డి బుధవారం బెంగుళూరులో మృతి చెందారు. భౌతికకాయాన్ని గురువారం స్వగ్రామానికి తీసుకురాగా, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్వయంగా వెళ్లి నివాళులు అర్పించారు.వంశీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఓదార్పు పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వంశీధర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ, స్థానికంగా మంచి సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. పార్టీకి అతని మృతి తీరనిలోటని తెలిపారు.అలాగే, తన మరణానంతరం వంశీధర్ రెడ్డి అవయవదానం చేయడం సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. ఇతని నిర్ణయం ద్వారా ఇతరులకు ప్రాణదానం కలగడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,జిల్లా వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్,వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమిహారూన్‌బాష,స్థానిక నాయకులు విశ్వనాథ్ రెడ్డి, చిన్నరెడ్డి, నిజాముద్దీన్, సుధాకర్ రెడ్డి, అమీన్, గంగాధర్ నాయుడు, పెద్దప్ప, బాబు పాల్గొన్నారు.



# ఓజి విజయవంతం పై జనసేన నాయకుల సంబరాలు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ నటించిన ఓజి చిత్రం విజయవంతం అయిన శుభ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ రాజంపేట సాయి థియేటర్‌లో కేక్ కట్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యాక్షన్ మూవీగా వచ్చిన ఓజిలో పవన్ నటన అత్యద్భుతంగా వుంది అని, కుటుంబ సమేతంగాచూడదగ్గచక్కనిచిత్రం అని ఆయన తెలియజేసారు. రాజకీయాలలో కానీ, చలన చిత్ర రంగంలో కానీ పవర్ స్టార్ కు తిరుగులేదని, రికార్డులు తిరగరాయడంఖాయమనిఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలుకూరి రవిశంకర్,అజయ్, కొండగారి శివ, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రియురాలు కోసం యువకుడు ఆత్మహత్య


మృతి చెందిన గంగాధర్ ఫైల్ ఫోటో

**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్:** ప్రియురాలు నుంచి విడదీశారని యువ కుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గురువారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బి.కొత్తకోట కు చెందిన గంగాధర్(33) టాటా ఏస్ డ్రైవర్ గా పని చేసుకునేవాడు. ఇతనికి భార్య సులోచన, రెండేళ్ల కుమార్తె ఉంది. కాగా మదనపల్లె మండలం, గంగన్నగారిపల్లె కు చెందిన నాగలక్ష్మి తో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో భార్య, బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసి, గంగాధర్ ను నాగలక్ష్మినివేరుచేశారు.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన గంగాధర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# బిజెపి వ్యవస్థాపకులు దీన్ దయాల్ 109వ జయంతి వేడుకలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ పురస్కరించుకొని రాయచోటి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు, రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనచిత్రపటానికిపూల మాల వేసి పుష్పాంజలు ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్ దయాల్ సిద్ధాంత స్ఫూర్తి తీసుకొని తమ జీవితాన్ని సక్రియత్మకంగా, సమాజానికి, దేశానికి, ఉపయుక్తకంగా దిద్దుకోవాలని దేశ ఆర్థిక వ్యవస్థను బలోపితం చేసే విధంగా స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని అలాగే దేశభక్తి అభివృద్ధిలో నరేంద్ర మోడీ ముందు చూపుతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి పట్టణ అధ్యక్షుడురాజశేఖర్‌రెడ్డిబిజెపినాయకులుకార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.



# విశ్వం సీబీఎస్సీ పాఠశాలలో అట్టహాసంగా ఇంట్రామ్యురల్స్ స్పోర్ట్స్ ఈవెంట్

**– విజేతలను అభినందించిన అధినేత ఎం.ప్రభాకర్ రెడ్డి**



**కురబలకోట,మేజర్ న్యూస్** : విశ్వం స్కూల్ సీబీఎస్సీలో 4 రోజులపాటు ఇంట్రామ్యూరల్స్ ఈవంట్ జరిగింది.ఇందులో మహాత్మా గాంధీ, నైటింగేల్, ధ్యాన్‌చంద్ ఏపీజే అనే నాలుగు బృందాలు పాల్గొన్నాయి.ఈ ఈవెంట్ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి,జట్టుకృషి మరియు ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిం చడం లక్ష్యంగా పెట్టుకుంది. విశ్వం స్కూల్‌లో నాలుగు బృందాల మధ్య ప్రతిభ, ఉత్సాహం ప్రదర్శించే క్రీడలు మరియు విద్యార్థి స్ఫూర్తిని జరుపుకునే వేడుక ఇది.అవుట్‌డోర్ ఇండోర్ గేమ్‌లతో సహా వివిధ క్రీడలు మరియు కార్యకలాపాలు ఇంట్రామ్యూరల్ ఈవెంట్‌లో భాగంగా ఉన్నాయి. అవుట్‌డోర్ గేమ్‌లలో వాలీబాల్ ,బాస్కెట్‌బాల్,ఫుట్‌బాల్,త్రోబాల్,కబడ్డీ,ఖోఖో మరియు టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు ఉన్నాయి. ఇండోర్ గేమ్‌లలో చెస్,క్యారమ్స్, బ్యాడ్మింటన్ మరియు స్కిప్పింగ్ ఉన్నాయి.జావెలిన్ త్రో,షాట్ పుట్, డిస్క్ త్రో,హై జంప్ లాంగ్ జంప్ వంటివి అథ్లెటిక్స్‌లో ఆసక్తిగల భాగ స్వామ్యం కనిపించింది. నాలుగు హౌస్‌లచే మార్చ్ పాస్ట్‌తో ప్రారంభ వేడుకతో ఈవెంట్ ప్రారంభమైంది. మొదటి రోజు ఈనెల 1 – 3 తరగతులకు క్రీడలు జరిగాయి,ఇందులో పిల్లలు హర్డిల్స్ మరియు హూప్స్, బాల్ పిక్ అండ్ డ్రాప్,వాటర్ ఫిల్లింగ్ మరియు అనేక ఇతర సరదా ఆటలలో పాల్గొన్నారు. రెండవ రోజు ఈనెల 22వ తేదీ అన్ని విభాగాలలోని జూనియర్ల కోసం మ్యాచ్‌లు జరిగాయి.మూడవ రోజు 23వ తేదీ వేడుకలో టెన్నిస్‌లో సీనియర్ సెకండరీ విద్యార్థుల మధ్య మ్యాచ్‌లు,ఉత్తేజకరమైన ఖోఖో మ్యాచ్‌లు మరియు వ్యూహాత్మక యుద్ధాలతో చెస్ పోటీలు కొనసాగాయి.నాలుగవ రోజు 24వ తేదీ మార్చ్ పాస్ట్ మరియు మాస్ డ్రిల్‌తో ముగింపు వేడుకలో అద్భుతంగా జరిగింది.హౌస్ వారీగా పాయింట్లు ప్రకటించబడ్డాయి. ఓవరాల్ విజేతను ప్రకటించారు.సేకరించిన పాయింట్ల ఆధారంగా హౌస్ మొత్తం విజేతగా నిలిచింది.అత్యుత్తమ ప్రదర్శనకారులకు వ్యక్తిగత ప్రశంసలు అందజేయ బడ్డాయి,పాల్గొన్న వారందరికీ వారి క్రీడా నైపుణ్యానికి సర్టిఫికెట్లు, పతకాలు,ట్రోఫీలు షీల్డ్‌లతో గుర్తింపు లభించింది.ఈ కార్యక్రమం హౌస్ సభ్యుల మధ్య సహకారాన్ని పెంచింది,క్రీడలలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించింది స్నేహపూర్వక పోటీ స్ఫూర్తినిపెంపొందించింది.ఉపాధ్యాయులు విద్యార్థి సమన్వయకర్తలతో కూడిన క్రీడాకమిటీ విద్యార్థి స్వచ్ఛందసేవకులసహాయంతోఈవెంట్‌లను సజావుగా నిర్వహించింది.ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోస్లిన్ ప్రియ విజేతలను అభినందించారు మరియు పాల్గొన్నవారందరినీవారిపోటీ స్ఫూర్తికి ప్రశంసించారు.ఈ నాలుగు బృందాలలో ఏపీజే బృందం విజేతగానిలిచింది.ఈబృందానికి విశ్వం ఏ.ఓ. ఈశ్వరయ్య ట్రోఫీ అందజేశారు.ఈవెంట్‌ను విజయవంతంగా ప్లాన్ చేసి,ఉత్సాహంగా నిర్వహించినందుకు పిఇటి ఉపాధ్యాయులు పవన్, నరేంద్ర, నవీన్ సఫాలను వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమారుని చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.




# ఒంటిమిట్ట కోదండ రామయ్యను దర్శించుకున్న పోతుగుంట రమేష్ నాయుడు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్** : ఒంటిమిట్ట మండలంలో ఉన్నటువంటి కోదండ రామాలయాన్ని నేడు ఉదయం 11 గంటలకు శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు దర్శించుకోవడం జరిగింది. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పవన్ కళ్యాణ్‌కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కి, నారా లోకేష్‌కి, సత్య కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సాధారణ భక్తులు అధిక ప్రాధాన్యత స్వామివారి సేవలో ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఒంటిమిట్ట చెరువు అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు, మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ,గురూజీ వర్మ,రామయ్య,జెకె నాగరాజు, పి పాపయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మ అలంకరణలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

**– అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు,మహిళలు**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లెలో వెలసిన తొగటవీర క్షత్రియుల ఆరాధ్యదైవం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం అమ్మవారు కనకదుర్గమ్మ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, కార్యదర్శిబండిపవన్‌కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించు కోవడం ఆనవాయితీ అన్నారు.అదేవిధంగా ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలతోపాటు శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి 29వ వార్షికోత్సవక వేడుకలను బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు.అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని,10 రోజులపాటు అమ్మవారు పలు అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తారన్నారు.మున్ముందు వెండి కవచం, అన్నపూర్ణేశ్వరి, శాకాంబరి, సరస్వతి, మహిషాసుమర్ధిని,ధనలక్ష్మీ,రాజరాజేశ్వరి దేవి అలంకారాలలో దర్శనమిస్తారన్నారు.ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శ్రీ లలిత సహస్రనామ బృందంచే పారాయణం నిర్వహించబడున న్నారు.శ్రీ చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు దాతల సహకారంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ప్రతిరోజు ఉదయం అమ్మవారికి పంచా మృతాభిషేకము,తీర్థప్రసాద వినియోగము,సాయంత్రం అమ్మవారికిప్రత్యేకఅలంకరణలు,మహా మంగళహారతులు,తీర్థప్రసాదములవినియోగం జరుగు తుందనివివరించారు.కావునదసరా నవరాత్రి వేడుకల్లో పురప్రజలు,భక్తులుపెద్దసంఖ్యలోతరలివచ్చి అమ్మవారినిదర్శించితీర్థప్రసాదాలుస్వీకరించి ఆ మహా తల్లి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.



# అంగళ్లులో రెచ్చిపోతున్న మట్టి మాఫియా..?

**కొండలను గుండు చేసి ప్రైవేటు లేఔట్లకు మట్టిని తరలిస్తున్న వైనం..**




**కురబలకోట, మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలంలోని అంగళ్లుగోల్డెన్ వ్యాలీ కళాశాల సమీపంలో జాతీయ రహదారి పక్కన భారీ మొత్తంలో మట్టిని తరలించి లేఔట్ లు ఏర్పాటు చేస్తున్న పట్టించుకోని అధికారులు,కొండలను గుండు చేసి ప్రైవేటు లేఔట్లకు మట్టిని తరలిస్తున్న వైనం,పెద్ద ఎత్తున హిటాచీలు, జెసిబి ల సాయంతో భారీ మొత్తంగా టిప్పర్లతో గ్రావెల్ మట్టి మాఫియాను అడ్డుకోకుండా చోద్యం చూస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులు.అంగళ్ళు లో పరిమితికి మించి కట్టడాలు నిర్మిస్తున్న నిద్రమత్తులో ఉన్న అధికారులు,ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చొరవ చేసుకొని అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నరు.



# అమ్మ దొంగా..!

**– ఎన్ని బైక్‌లు చోరీ చేసావురా నీచుడా...!**



**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్:** ఈ దొంగ మామూలోడు కాదు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 40కి పైగా బైక్ లు చోరీ చేసి మదనపల్లె పోలీసులకు చిక్కాడు. ఆ వివరాలు.. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, చంద్రమాకులపల్లికి చెందిన వెంకట్ రెడ్డి మదనపల్లెతో పాటు వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడు. చోరీ చేసిన బైకులను పొరుగు రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్మేశాడు. అక్కడ చోరీ చేసిన బైక్ లను తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతూ.. గత రెండేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తిరుగు తున్నాడు. మదనపల్లె డిఎస్పి మహేంద్ర ఆదేశాలతో బైక్ ల దొంగను పోలీసులుగురువారంఅదుపులోకితీసుకున్నారు. పట్టు బడ్డ దొంగ వద్ద సుమారు రూ.15 లక్షలకు పైగా విలువచేసే 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. త్వరలోనే నిందితుడిని అరెస్టు చూపనున్నారు.

# దేవీ నవరాత్రులలో వన విహారిని అలంకారంతో భక్తులకు దర్శనం




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజంనందు దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరి దేవి వన విహారినిదేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వే కోడూరులోని ఆర్య వైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** హిందూ రాష్ట్ర భావనకు పురుడుపోసిన మహర్షి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని భారతీయ జనతా యువమోర్చా నాయకులు పేర్కొన్నారు.గురువారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతినిపురస్కరించుకొనిబీజేవైఎంయువనాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వదేశీ,స్వావలంబన ఆలో చనలకు అంకురార్పణ చేసిన దేవర్షి,ఏకాత్మతా మానవతావాదమే నిజమైన జాతీయ వాదంగాభావించినరాజర్షిఅని వివరించారు.సమగ్ర మానవతావా దమే భారతీయ ఆత్మగా దర్శించిన హైందవ చైతన్య కేసరీ అని కొనియా డారు. జన సంఘ్ పార్టీకి విలువల లేవన్న వారి నోర్లు మూయించిన మహనీయుడు అన్నారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధన కోసం అందరూ కృషిచేయాలని వారు పులుపునిచ్చారు. బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**– టిడిపి నాయకులు సుకుమార్ బాబు దంపతుల ఆకాంక్ష**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని టిడిపి సీనియర్ నాయకులు,విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు ఆకాంక్షించారు. గురువారం తిరుపతి నగరం శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలకు ఎస్పీ సుకుమార్ బాబు దంపతుల హాజరయ్యారు. ఇందులో భాగంగా పవిత్రమైన తిరుప్పావసేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిం చాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఏపీ పూర్వవైభవం సంతరించుకుంటోందన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు వెల్లువలా రావాలని ఏపీ అగ్రగ్రామిగా నిలవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా తన సొంత నియోజకవర్గమైన పుంగనూరుకు మంచి జరగాలని, కంపెనీలు వచ్చి యువతకు ఉద్యోగాలు లభించాలని ఆ దేవదేవుడుశ్రీ వెంకటేశ్వర స్వామి ప్రార్థించినట్లు సుకుమార్ బాబు తెలిపారు.